

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

ఏలూరు జిల్లా
పశ్చిమ
గోదావరి జిల్లా

సోమవారం,27 అక్టోబర్ 2025

8 పేజీలు

### 28న మొంథా తుఫాన్ ప్రభావంతో

# జిల్లాలో భారీ వర్షాలు

- నేడు,రేపు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు,కళాశాలలు,అంగన్వాడీలకు సెలవులు
- ప్రజలకు అందుబాటులో గ్రామానికి ఒక నోడల్ అధికారి
- జిల్లా ఎస్పీతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అప్రమత్తం చేసిన జిల్లా కలెక్టర్



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు జిల్లాలో 'మొంథా తుఫాన్' ప్రభావంతో ఈనెల 27 నుండి 29వ తేదీ వరకు తీవ్రగాలులు, భారీ వర్షాల కారణంగా హోర్డింగ్ లు కూలే ప్రమాదం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో వాటి కారణంగా ప్రాణ నష్టం జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. తుఫాన్ తీవ్రతపై జిల్లా యంత్రాంగం తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్త చర్యలపై జిల్లా ఎస్పీతో కలిసి ఆదివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులను జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి అప్రమత్తం చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూతోఫాన్ సమయం లో 120కిలోమీటర్ల వేగంతో తీవ్రగాలులు వీస్తాయని వాతావరణశాఖ హెచ్చరించిందని, దీని కారణంగా హోర్డింగ్‌లు, ఆస్బెస్టాస్ రేకులు, ఐరన్‌రేకులు ఎగిరిపోయి అవకాశం ఉందని,ప్రజలు ప్రజలుఅప్రమత్తం ఉండాలన్నారు. తుఫాన్ పరిస్తితి దృష్ట్యా జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలకు, కళాశాలలు, అంగన్వాడీలకు ఈనెల 27, 28 తేదీలలలో సెలవు ప్రకటించడమైందని, ప్రైవేట్ విద్యా సంస్థలలో స్టడీఅవర్స్ వంటివి నిర్వహించ కుండా విద్యాశాఖ అధికారులు పరిశీలించాలన్నారు. గోదావరి నదిలోని పర్యాటక లాంచీలు వెళ్లకుండా చర్యలుతీసుకోవాల న్నారు. అన్ని మండల,డివిజన్ స్థాయిలో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్‌నెంబర్ 94910 41419,టోల్ ఫ్రీ నెంబర్ 18002331077 లకు ఫోన్‌చేసి ప్రజలు తూఫాన్

- తరువాయి 2లో..

### మొంథా తుపాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు

# సిద్ధంగా ఉండాలి

- 27,28 తేదీలలో ప్రభుత్వ,ప్రైవేటు,అంగన్వాడీలకు సెలవులు
- పేరుపాలెం బీచ్‌లో భక్తుల సముద్ర స్నానాలకు అనుమతి లేదు
- జిల్లా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు 08816 - 299219



**భీమవరం,మేజర్‌న్యూస్ :** కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఆదివారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి 'మొంథా తుఫాన్' ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు తీసుకునే సన్నద్ధత ఏర్పాట్లపై రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు,వివిధశాఖల జిల్లా, డివిజనల్ స్థాయి అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మొంథా తుపాను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకుఅధికార యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉండాలన్నారు. సోమవారం నుండి మూడురోజులుపాటు జిల్లాలో భారీగా వర్షాలు కురియనున్న దృష్ట్యాజిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. మొంథా తుఫాన్ నేపథ్యంలో జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, అంగన్వాడీలకు ఈ నెల 27,28 తేదీలను సెలవు దినాలుగా ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.మొంథా తుఫాన్ కారణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నివారించే ఉద్దేశంతో జిల్లాలోని అన్ని రకాల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్వాడీలు, కళాశాలలు ఇతర విద్యాసంస్థలు అన్నింటికి రెండు రోజులపాటు సెలవు దినాలుగా ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆదేశాలు పాటించని విద్యాసంస్థలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. తుఫాను తీవ్రత దృష్ట్యా జిల్లాలో ఎక్కడ ప్రాణ, ఆస్తి జరగకుండా అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ముందస్తుగా నరసాపురం డివిజన్లో 10,తాడేపల్లి గూడెం డివిజన్లో 8, భీమవరం డివిజన్లో 10 పునరావాస కేంద్రాలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. తుఫాను తీవ్రత, భారీవర్షాల

- తరువాయి 2లో..

### కూటమి పాలనలో వ్యవసాయ

## మార్కెట్ కమిటీలకు మహర్దశ

- జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి,మంత్రి నిమ్మల





**నరసాపురం,మేజర్‌న్యూస్ :** వైసిపి ప్రభుత్వం ఐదేళ్లలో వ్యవసాయ మార్కెట్ కమిటీలను నిర్వీర్యం చేశారని, మురుగు కాలువలు, పంట కాలువాలలో ఒక తట్ట మట్టి కూడా తీయలేదని రాష్ట్ర విద్యుత్ శాఖ, పశ్చిమగోదావరి జిల్లా ఇన్చార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర జల వనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

- తరువాయి 2లో..

## పాతూరు గడ్డ -
# రాజకీయ పదవులకు అడ్డా

- వార్డు మెంబర్ నుండి ఎమ్మెల్యే వరకు..!
- అసెంబ్లీలోకి అడుగు పెట్టిన జెయింట్ కిల్లర్ ఘంటా మురళీ,ఇద్దరు జడ్పీటీసీలు, ముగ్గురు మేజర్ పంచాయతీ సర్పంచ్‌లు,ఆరుగురు సొసైటీ ఛైర్మన్లు, ఇద్దరు ఉప సర్పంచ్‌లు,వైఎస్ ఎంపీపీ పదవి కూడా...!



ఘంటా మురళీ రామకృష్ణ



ఘంటా సత్యంబాబు



ఘంటా సుధీర్‌బాబు



ఘంటా మాధవరావు

**కామవరపుకోట,మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన కామవరపుకోట పంచాయతీ పరిధిలోని చిన్న ఊరు పాతూరు.మండల కేంద్రానికి కూతవేటు దూరంలోనే ఉంటుంది. పంచాయతీఆఫీస్, తహసీల్దార్ ఆఫీస్,ప్రభుత్వఆసుపత్రికూడా పాతూరును ఆనుకునే ఉంటాయి.ఊరుజనాభా 2వేల లోపే.అయినాకామవరపుకోట పంచాయతీ, మండల రాజకీయాలతో పాటు చింతలపూడి రాజకీయాలను సైతంఈ ఊరు నాయకులే శాసించి చరిత్రకెక్కారు. నాటి ఉమ్మడి రాష్ట్రంలోనే ఈ ఊరుపేరు మార్మోగేలా చేశారు. ఊరు చిన్నదే



సాయిన కనకరాజు



తమ్మిశెట్టి బసవయ్య

అయినా పొలిటికల్‌గా సౌండ్ ఎక్కువే. ఈఊరు జనాల్లోరాజకీయ చైతన్యం బాగా ఎక్కువ. పాతూరు నుంచే ఎంపీటీసీ, సొసైటీ ఛైర్మన్, సొసైటీ వైస్ ఛైర్మన్, సర్పంచ్, ఉప సర్పంచ్, వైఎస్ ఎంపీపీ పదవులే

- తరువాయి 2లో..

### మొంథా తుఫాన్ వల్ల
### ప్రాణ,ఆస్థి నష్టాలు కలగకుండా
## ముందస్తు జాగ్రత్తలు



- ఎలాంటి విపత్తునైనా ఎదుర్కోవడానికి అధికారులు సంసిద్ధంగా ఉండాలి
- రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి

**ఏలూరు,మేజర్‌న్యూస్:** మొంథా తుఫాన్ కారణంగా ఏలూరు జిల్లాలో ఎలాంటిఆస్థి,ప్రాణ నష్టాలు కలగకుండా జిల్లా యంత్రాంగం పటిష్టమైన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ లను ఆదేశించారు. మొంథా తుఫాన్ పరిస్థితిపై జిల్లాలో పరిస్థితిని, జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న ముందస్తు చర్యలను ఆదివారం జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి,జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్‌లను

- తరువాయి 2లో..

# పాతూరు గడ్డ -రాజకీయ పదవులకు అడ్డా

మొదటిపేజి తరువాయి

కాదు..రాష్ట్రచట్టసభల్లో అత్యున్నతమైన ఎమ్మెల్యే పదవి సైతం దక్కించుకున్నారు. పదవుల్లో పాతూరు నాయకులు మండలంలోనే తిరుగులేని రికార్డులు తమ పేరిట లిఖించుకున్నారు. ఒక ఎమ్మెల్యే, ఇద్దరు జడ్పీటీసీలు, ముగ్గురు సర్పంచ్‌లు, ఇద్దరు ఉప సర్పంచ్‌లు, ఏకంగా ఆరుగురు సొసైటీ ఛైర్మన్‌లు, ఓ వైఎస్ ఛైర్మన్, ఒక వైఎస్ ఎంపీపీ ఇలాఎన్నో పదవులు ఈగ్రామ నాయకులు అధిరోహించారు. గత నాలుగు దశాబ్దాల్లో పాతూరు నాయకులే మండల స్థాయిలో కీలకమైన పదవులు సొంతం చేసుకున్నారు. మరీ ముఖ్యంగా 2009లో మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో రెండు ప్రధాన పార్టీల నుంచి ఇదే గ్రామానికి చెందిన నాయకులు పోటాపోటీగా రాజకీయం చేసుకుంటూ వస్తుండడంతో ఏ ప్రభుత్వం ఏర్పడినా ఈ గ్రామానికి కీలక పదవులు రావడం ఆనవాయితీగా మారింది. ఈ పదవులు పొందిన నాయకులు అందరూ తమ పాలనా కాలంలో తమదైన ముద్ర వేసిన వారే కావడం విశేషం.

**- ఎమ్మెల్యేగా ఘంటా మురళీ రికార్డ్** -పాతూరు పదవుల గురించి చెప్పుకోవాలంటే ముందుగా మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ గురించి చెప్పుకోవాలి. తన తండ్రి మాజీ సర్పంచ్ ఘంటా హనుమంతరావు రాజకీయ వారసుడిగా ఎంట్రీ ఇచ్చి చిన్న వయస్సులోనే సొసైటీ ఛైర్మన్‌గా విజయం సాధించారు. ఆ తర్వాత దశాబ్ద కాలానికి జడ్పీటీసీగా విజయం సాధించారు. జడ్పీటీసీగా ఉండగానే నాడు సమైక్య రాష్ట్ర రాజకీయాల్లో కాకలు తీరిన రాజకీయ యోధుడు, మాజీ మంత్రి కోటగిరి విద్యాధరరావును ఓడించి జెయింట్ కిల్లర్‌గా నిలిచారు. తర్వాత ఏపీఐడీసీ ఛైర్మన్‌గా కూడా పనిచేశారు. మురళీ తండ్రి రెండు సార్లు సర్పంచ్ కాగా, మురళీ భార్య రత్నతులసి 1996లో ఎంపీటీసీగా, సోదరుడు సత్యంబాబు సొసైటీ ఛైర్మన్, సర్పంచ్‌గా పనిచేశారు.ఘంటా సత్యంబాబు సొసైటీ, పంచాయతీ ప్రెసిడెంట్‌గా మురళీ సోదరుడు సత్యంబాబు మేజర్ పంచాయతీ సర్పంచ్‌గా 1996లోనే విజయం సాధించారు. తర్వాత 2013లో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన ఎన్నికల్లో విజయం సాధించి సొసైటీ ఛైర్మన్‌గా పనిచేశారు. 2006లో ఎంపీటీసీగాను, ఓ సారి వార్డు మెంబర్‌గాను గెలిచారు.

**-ఘంటా సుధీర్‌బాబు -** సొసైటీ వైస్ ప్రెసిడెంట్‌గా,ఆ తర్వాత 2013లో టీడీపీ నుంచి జడ్పీటీసీగా విజయం సాధించారు. కోట సొసైటీ ఛైర్మన్‌గా పనిచేసిన ఘంటా వీరవెంకటేశ్వరరావు ( దత్తుడు ), సుధీర్‌బాబు తండ్రి, కొడుకులు కావడం విశేషం.

**-తమ్మిశెట్టి బసవయ్య** -కోట మండలంతో పాటు చుట్టు పక్కల గ్రామాల్లో సుధీర్ఘకాలం వైద్యుడిగా తనదైన ముద్ర వేసుకున్న తమ్మిశెట్టి బసవయ్య 2001లో కోట మేజర్ పంచాయతీ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. అంతకు ఆయన 1996లో ఎంపీటీసీగా, వార్డు మెంబర్‌గా కూడా పనిచేశారు.

**- ఘంటా మాధవరావు -** ప్రస్తుతం నామినేటెడ్ సొసైటీ ఛైర్మన్‌గా ఎంపికైన ఘంటా మాధవరావు కూడా కోట రాజకీయాల్లో దశాబ్దంన్నర కాలంగా తెరమీద యాక్టివ్‌గా ఉన్నారు. గతంలో ఎంపీటీసీ, సొసైటీ డైరెక్టర్ పదవులు అలంకరించారు.

**- సాయిన కనకరాజు** -పాతూరు గ్రామానికే చెందిన సాయిన రాఘవమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత సాయిన కనకరాజు 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చాక మండల వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్‌గా ఎంపికయ్యారు. తర్వాత 2022లో సొసైటీ ఛైర్మన్‌గా నామినేట్ అయ్యారు. ఇక 1990కు పూర్వమే ఘంటా రామకృష్ణ, ఘంటా వీర వెంకటేశ్వరరావు ( దత్తుడు) ఇద్దరు సొసైటీ ప్రెసిడెంట్లుగా పనిచేశారు. ఇదే గ్రామానికి చెందిన ఘంటా ప్రసాదరావు 2001లో ఉప సర్పంచ్‌గా, నెక్కలపు సూర్యనారాయణరావు 2013లో ఉప సర్పంచ్‌గా పనిచేశారు.ప్రస్తుతం ఇదే గ్రామానికి చెందిన తమ్మిశెట్టి గిరిజ సరస్వతీ కోట వైఎస్ ఎంపీపీగా కొనసాగుతున్నారు. ఈమె భర్త సుబ్రహ్మణ్యం గతంలో పంచాయతీ పదవులు అధిరోహించారు.

## మొంథా తుపాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి

మొదటిపేజి తరువాయి

దృష్ట్యా మరిన్ని పునరావాస కేంద్రాలు ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులు ఆదేశించారు.తుఫాను ప్రభావిత గ్రామాలలో ప్రజలకు నిత్యవసర సరుకులైన రైస్, షుగర్, పాలు, ఉల్లిపాయలు, కూరగాయలు, వంట నూనెలు కొరత లేకుండా అందుబాటులో ఉండే విధంగా చూడాలని పౌరుసరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. అగ్నిమాపక శాఖ బోట్లు, లైఫ్ జాకెట్లు, నిల్వ ఉన్న నీటిని తోడేందుకు మోటార్ ఇంజన్లను సిద్ధంగా ఉంచాలన్నారు.కార్తీక మాసం సందర్భంగా భక్తులు పేరుపాలెం బీచ్ లో సముద్ర స్నానాలు, గోదావరి నదిలో స్నానాలు ఆచరించకుండా తగు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులకు సూచించారు. తుఫానుకు సంబంధి క్షేత్రస్థాయిలో ఏవిధమైన సమస్యలు ఉన్న కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్‌కు తెలియజేయాలి అన్నారు.తుఫాను కారణంగా వాతావరణశాఖ రానున్న మూడు రోజులలో భారీవర్షాల హెచ్చరికల చేసిన నేపథ్యంలో ప్రజలు, అధికార యంత్రాంగం అప్రమత్తతతో పూర్తి సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు.ఈ గూగుల్ మీట్లోజాయింట్‌కలెక్టర్ టి.రాహుల్ కుమార్‌రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నా రాయణ రెడ్డి, సిపిఓ కే.శ్రీనివాసరావు, డీఎస్ఓ ఎన్.సరోజ, జిల్లాలోని రెవెన్యూ డివిజన్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు,మున్సిపల్‌కమిషనర్లు తాసిల్దారులు,ఎండిఓలుపాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ వల్ల ప్రాణ,ఆస్థి నష్టాలు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు

మొదటిపేజి తరువాయి

మంత్రి పార్థసారధి టెలిఫోన్ ద్వారా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూ ఈనెల 28వ తేదీన మొంథా తుఫాన్ తీరం దాటే అవకాశం ఉన్నందున, రాబోయే 3 రోజులపాటు జిల్లాలోని పలు ప్రాంతాలలో తీవ్రమైన గాలులు, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ఎలాంటి విపత్తునైనా ఎదుర్కోవడానికి అధికారులు సంసిద్ధంగా ఉండాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. ముంపు ప్రమాదం ఉన్న ప్రాంతాలలోని వయో వృద్ధులు, గర్భిణీలు, విభిన్న ప్రతిభావంతులు,చిన్నపిల్లలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. తీవ్రమైన గాలులు, భారీ వర్షాలకు హోర్డింగ్లు, స్థంబాలు వంటివి నెలకొరిగే అవకాశం ఉన్నందున భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. త్రాగునీరు, పారిశుధ్యం,విద్యుత్ సమస్యలు గుర్తించి తక్షణమే పరిష్కరించాలన్నారు. జిల్లా, మండల స్థాయిలలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటుచేసి, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ తగు చర్యలు తీసుకోవాలన్నారు.విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని,త్రాగునీరు సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. నూజివీడు నియోజకవర్గంలో ఉద్యాన వనాలు, ఆపరాలు,కూరగాయలు, వరి.తదితర పంట నష్టము కలుగకుండా నివారణ చర్యలు చేపట్టాలని, జిల్లాలో ఎంత మేర నష్టం వాటిల్లిందో పూర్తి వివరాలతో కూడిన నివేదిక సమర్పించాలన్నారు.అంటువ్యాధులు ప్రబలకుండా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయలన్నారు.

## కూటమి పాలనలో వ్యవసాయ మార్కెట్ కమిటీలకు మహర్దశ

మొదటిపేజి తరువాయి

ఆరోపించారు. ఆదివారం ప.గో. జిల్లాలోని నరసాపురంలో స్థానిక అల్లూరి సాంస్కృతిక కేంద్రంలో నరసాపురం మార్కెట్ కమిటీ నూతన చైర్మన్, వైస్ చైర్మన్ సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రైతులకు ఇవ్వవలసిన రూ.1645 కోట్ల రూపాయలను కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత చెల్లించిందన్నారు. ధాన్యం అమ్ముకున్న రైతుకు ఏడాది వరకు డబ్బులు చెల్లించేవారు కాదని, మా ప్రభుత్వం వచ్చిన తర్వాత 24 గంటలలో రైతుల ఖాతాలో సొమ్ము జమచేస్తున్నామని అన్నారు.ఈ సందర్భంగా జరిగిన సభకు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరిరామరాజు అధ్యక్షతవహించి మాట్లాడారు.ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ మార్కెట్ యార్డు చరిత్రలో ఇంతమంది అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించటం,ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు హాజరు కావడం శుభ పరిణామం అన్నారు.చైర్మన్‌గా జక్కం శ్రీమన్నారాయణ ఇతర పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.నూతన కమిటీ సభ్యులందరికీ బొమ్మిడి నాయకర్, పొత్తూరి రామరాజులు అభినందనలు తెలిపారు.రైతుల అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో రైతుల సంక్షేమం కోసం ఈ కమిటీ కృషి చేయాలని ప్రభుత్వ సలహాదారు ఎం ఏ షరీఫ్ సూచించారు. తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు తోట సీత మహాలక్ష్మి, డిసిఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీ కృష్ణ,పీతల సుజాత,జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు కొటికలపూడి గోవిందరాజులు, బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి,జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మంతెన రామరాజు, విజయవాడ మాజీ శాసన సభ్యులు వంగవీటి రాధాకృష్ణ,మాజీ శాసనసభ్యులు కొత్తపల్లి జానకిరామ్, రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు,మాజీ ఏఎంసీ చైర్మన్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, జిల్లా మత్స్య సహకార సంఘాల చైర్మన్ మైల వసంతరావు తదితరులు మాట్లాడారు. నియోజక వర్గంలోని జనసేన,టీడీపీ, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 28న మొంథా తుఫాన్ ప్రభావంతో జిల్లాలో భారీ వర్షాలు

మొదటిపేజి తరువాయి

పరిస్థితి తెలుసుకోవచ్చని, అవసరమైన సహాయం పొందవచ్చన్నారు. తూఫాన్ సమయంలో చెట్లు కూలి రవాణా సౌకర్యాలకు ఎటువంటి ఆటంకం కలగకుండా వెంటనే చెట్లు తొలగించేలా అధికారులుచర్యలు తీసుకునేందుకుసిద్ధంగా ఉండాలన్నారు. తూఫాన్ సమయంలో ప్రజలకుఅవసరమైనసేవలు అందించేందు కు ప్రతీ గ్రామానికి ఒక నోడల్ అధికారిని నియమించాలని, శిధిలావస్థలో ఉన్న భవనాలు, ఇళ్లల్లోని వ్యక్తులను, లోతట్టు ప్రాంతాల ప్రజలనుఆదివారం రాత్రి నుండి సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. నదులువాగులోకి ప్రజలు వెళ్లకుండా చూడాలని, కల్వర్టులు, కాజ్ వేలు, వాగులను ప్రజలు దాటకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేయడంతోపాటు, ఆ ప్రదేశాలలో సిబ్బందిని నియమించి పర్యవేక్షించాలన్నారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకుండా అప్రమత్తం చేయాలన్నారు.తూఫాన్ సహాయక కేంద్రాల వద్ద విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా జనరేటర్‌లను ఏర్పాటు చేయాలన్నారు.సెల్ ఫోన్ టవర్ల వద్ద సెల్ఫోన్ నెట్వర్క్‌కు అంతరాయం లేకుండా జనరేటర్‌లు ఏర్పాటుచేయాలని, వాటికి అవసరమైన డీజిల్ సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.తూఫాన్ పునరావాస కార్యక్రమాలకు రాష్ట్రం నుండి ఎస్డిఆర్ఎఫ్ బలగాలు జిల్లాకు విచ్చేస్తున్నాయని కలెక్టర్ వెట్రిసెల్వి తెలియజేసారు.జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిశోర్ మాట్లాడుతూ మండల స్థాయిలోని పోలీస్ స్టేషన్ల పరిధిలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటుచేయడం జరిగిందని, ప్రజలకు అవసరమైన సహాయం అందించేందుకు పోలీసు సిబ్బంది సిద్ధంగా ఉన్నారన్నారు. జిల్లారెవిన్యూఅధికారి వి.విశ్వేశ్వరరావు, సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న,ఆర్డీఓలుఅచ్యుత్‌అంబరీష్, రమణ, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్‌తో అధికారులు అప్రమత్తంగా ఉండాలి - ఆర్.డి.ఓ ఎం.రమణ





**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ముంచుకొస్తున్న మొంథా తుఫాన్‌లో ఏ విధమైన ప్రాణ,ఆస్తి,పంట నష్టాలు జరగకుండా మండలంలోని అధికారులు, సిబ్బంది అంతా పారదర్శకంగా రేయి బవళ్లు విధులు నిర్వహించాలని ఆర్డీవో రమణ ఆదేశించారు. జంగారెడ్డిగూడెం రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం మొంథా తుఫాన్ ప్రభావం పై అధికారుల ద్వారా ప్రజలను అప్రమత్తం చేసే దిశగా మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమావేశం జరిగింది. సమావేశంకు ఆర్డీఓ రమణ అధ్యక్షత వహించారు. సమావేశంలో తహసీల్దార్ స్లీవా జోజి,సిఐఎం సుభాష్,ఎస్ఐ షేక్ జబీర్, ఎంపీడీవో కె.ఎన్.ఆర్ కె.ప్రసాద్,వెటర్నిటీ డాక్టర్ ఎడిశేఖర్‌దొర,వివిధశాఖల అధికారులు ,గ్రామపంచాయతీకార్యదర్శులు,వి.ఆర్.ఓలు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు పోరాటం చిరస్మరణీయం - ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు





**జంగారెడ్డిగూడెం, మేజర్‌న్యూస్** : భారత స్వతంత్ర సమరంలో ప్రముఖ స్వాతంత్ర సమర యోధులు అల్లూరి సీతా రామరాజు చేసిన పోరాటాన్ని మరవకూడదని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. పట్టణంలో క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో అధ్యక్షుడు రంగరాజు ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు విగ్రహావిష్కరణ జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ధర్మరాజు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత టిడిపి సీనియర్ నాయకులు నడింపల్లి సత్యనారాయణ రాజు (తెలుగుదేశం రాజు),డిసిసిబి మాజీ చైర్మన్ కరాటం రాంబాబు,వైసిపి నాయకులు జెట్టి గురునాధ రావు, జడ్పిటిసి పోల్నాటి బాబ్జి,టిడిపి నాయకులు పరిమి సత్తిపండు, అల్లూరి రామకృష్ణ, బీజేపీ నాయకులు అర్జుల మురళీకృష్ణ , క్షత్రియ సేవా సమితి గౌరవ అధ్యక్షులు జగపతి రాజు,గోరింట విజయరామరాజు,రాష్ట్ర క్షత్రియ కార్పోరేషన్ చైర్మన్ నంబూరి రామచంద్ర రాజు,వాసు బాబు, షేక్ ముస్తఫా,బత్తిన చిన్నా,తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ కొలువులు సాధించిన వారు విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలి




**పెనుమంట్ర,మేజర్‌న్యూస్:** మెగా డి.ఎస్.సి లో ఉపాధ్యాయ కొలువులు సాధించిన వారంతా విద్యార్థులను ఉన్నతంగా తీర్చి దిద్దడం బాధ్యతగా చేయాలని మానవతా జిల్లా కమిటీ అధ్యక్షులు కండెపు సూర్య నారాయణ అన్నారు. ఆదివారం సాయంత్రం మండల మానవతా శాఖ ఆధ్వర్యంలో మార్టేరు రోటరీ క్లబ్ భవనం లో జరిగిన కొత్త ఉపాధ్యాయుల అభినందన సత్కార సభ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ వేదిక పై డిఎస్సీ 2025 ద్వారా ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించిన మండలానికి చెందిన వెలగల రమ్యశ్రీ(మార్టేరు–ఆచంట),కాలేపుమేఘమాల (పోలమూరు), సబ్బెళ్ళఆదిత్యరెడ్డి,(ఆలమూరు. ),సత్తితేజకృష్ణరెడ్డి,(మార్టేరు–పండిత విల్లూరు.)పెన్మత్స విమల భార్గవి (పోలమూరు.),సత్తి చాందిని , (నెగ్గిపూడి –రంపచొడవరం),కోయసుభాష్(నెలమూరు–పెదమల్లం.),సారిపల్లి శ్రీనివాస్ ( నెలమూరు.), షేక్ షరీఫ్ మార్టేరు లను మానవతా తరుపున సత్కరించారు.ఈ కార్యక్రమంలో మానవతా జిల్లా, మండల ప్రతినిధులు కొత్త సత్యనారాయణ మూర్తి, బండిప్రసాద్,చిర్ల శ్రీనివాస రెడ్డి (సి.ఎస్.ఆర్ ), అమృత వాక్కుల సత్యనారాయణ,చదువుల వెంకట నరేంద్ర,పడాల సువర్ణ గౌరి, కదలి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మానవ వనరుల కమిటీ ఉపాధ్యక్షుడిగా చిర్ల కృష్ణారెడ్డి



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ వనరుల కమిటీ ఉపాధ్యక్షుడిగా మార్టేరు గ్రామానికి చెందిన చిర్ల కృష్ణారెడ్డిని నియమిస్తూ నేషనల్ ఫెడరేషన్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ బోర్డ్ అడ్మినిస్ట్రేటర్ బి వై ఏ శ్రీనివాసరెడ్డి ఉత్తర్వులు జారీ చేస్తూ ఆదివారం ఇక్కడ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ నియామకం పట్ల పలువురు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా చిర్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ తనకు అప్ప చెప్పిన బాధ్యతలను పూర్తి శ్రద్ధాసక్తులతో నిర్వహిస్తానని తనపై నమ్మకం ఉంచిన కౌన్సిల్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## మద్యాంధ్రప్రదేశ్‌గా మారుస్తున్న కూటమి ప్రభుత్వం

**– వైసిపి నాయకురాలు కర్ర జయ సరిత**



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** యువత మద్యానికి మాదకద్రవ్యాలకు అలవాటు పడి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, దీనికి నైతిక బాధ్యత కూటమి ప్రభుత్వం వహించాలని వైసిపి నాయకురాలు కర్ర జయ సరిత అన్నారు. ఒక ప్రక్క ప్రజలు అందరూ ఇంటింటికీ సంక్షేమ పథకాలు ఇస్తారు అని ఆశిస్తే వాటిని పక్కనపెట్టి మద్యం అమ్మకాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని .ఎక్కడికక్కడ బెల్ట్ షాప్‌లు, పర్మిట్ రూమ్ ఇచ్చి వెచ్చలవిడిగా విడిగా ఇచ్చేస్తు యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా ఉందని అన్నారు.గతంలో టీడీపీ హయంలో డిస్టలరీ లు మీ నాయకులు అయ్యన్న పాత్రుడు,ఆది కేశవుల నాయుడికి అప్పగించి మద్యంలో అడ్డంగా దోచేసారని అది మంత్రి నిమ్మల రామానాయుడుకు గుర్తుకు రాలేదా అని ఆమె ప్రశ్నించారు. నవ్యాంధ్రప్రదేశ్‌ని మధ్యాం ధ్ర ప్రదేశ్‌గా మార్చేశారని , నిమ్మల వారు నీతులు చెప్పేటప్పుడు తమ ప్రభుత్వంలో ఉన్న చంద్రబాబు నాయుడు ఏం చేశారో ఒక సారి ఆలోచించి మాట్లాడాలని అన్నారు.

## స్వర్ణాంధ్రలో సైబర్ సెక్యూరిటీ అండ్ ఛాలెంజ్ పై అవగాహన సదస్సు



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్:** మండలంలోని స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కళాశాల,కంప్యూటర్ సైన్స్అండ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో,ఐఈఈ ఈ కంప్యూటర్ సొసైటీ స్టూడెంట్ చాప్టర్ సహకారంతో “సైబర్ సెక్యూరిటీ అండ్ ఇట్స్ ఛాలెంజెస్’ అనే అంశంపై ఒకరోజు వర్క్‌షాప్‌ను ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా శివరామకృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్, జేఎన్‌టీయూ కాకినాడ డాక్టర్ శివరామకృష్ణ, తాడేపల్లిగూడెంశశి ఇంజినీరింగ్ కాలేజ్, ప్రొఫెసర్ డాక్టర్ శివకుమార్ పెరుమాళ్ హాజరయ్యారు.ఈసందర్భంగా వారు విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీపై వివిధ అంశాలను విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.సురేష్ కుమార్,సి ఎస్‌సి విభాగాధిపతి డాక్టర్ పి. శ్రీనివాసులు ఐఈఈఈ స్టూడెంట్ బ్రాంచ్ కౌన్సిలర్ మధు ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొన్నారు.ఈ వర్క్ షాప్‌లో సుమారు 150మంది విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో కళాశాల చైర్మన్ కె.వి.సత్య నారాయణ,ట్రెజరర్ కె.వి.స్వామి, డైరెక్టర్ ఏ.శ్రీహరి ,వైస్ ప్రిన్సిపాల్ డా.గోపీచంద్ తమ సహకారాన్ని అందించారు.

# మొంథా తుఫాన్‌తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** బంగాళా ఖాతంలో ఏర్పడిన “మొంథా” తుఫాన్ ఈ నెల 27, 28, 29 తేదీల్లో తీరం దాటే అవకాశం ఉన్నందున, వాతా వరణ శాఖల హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు సూచించారు.ఆయన మాట్లాడుతూ రైతులు,కూలీలు, వ్యాపారస్తులు,సాధారణ ప్రజలు అవసరమైతే తప్ప బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వాగులు, కాలువలు పొంగి పొర్లే సమయంలో వాటిని దాటే ప్రయత్నం చేయకూడదని ఆయన హెచ్చరించారు. తుఫాన్ ప్రభావం సమయంలో ఎవరూ ప్రమాదంలో పడకుండా ఉండేలా స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రజల భద్రతే ప్రాధాన్యమని ఆయన పేర్కొన్నారు.

# అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శిగా వబిలిశెట్టి నటరాజ్

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శిగా వబిలిశెట్టి నటరాజ్ నియమితులయ్యారు. మూడు సంవత్సరాల కాలం పరిమిత కలిగిన ఈకమిటీలో 2025 నుండి 2028 వరకు రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతారని రాష్ట్ర అధ్యక్షులు కోన శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ సలహా బోర్డు చైర్మన్ గంజి రాజమౌళి గుప్త, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త, రాష్ట్ర అధ్యక్షులు కోన శ్రీనివాసరావు నియామక పత్రాలను జారీ చేసినట్లు కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలియజేశారు.రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన వబిలిశెట్టి



నటరాజును జిల్లా ఆర్యవైశ్య ప్రముఖులు,శ్రీ ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు, అభినందనలు తెలియజేశారు. 40 సంవత్సరాలు అవిరామంగా అయ్యప్ప దీక్షదారులై నటరాజు పీఠం పేరుతో సేవ చేసిన అయ్యప్ప దాసన్ నటరాజు ఆర్యవైశ్య సంఘంలో చెరగని ముద్ర వేశారనడంలో అతిశయోక్తి లేదని పలువురు ప్రశంసించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా, దేవి నవరాత్రుల ఉత్సవ కమిటీ చైర్మన్గా, సుదీర్ఘకాలం గార్డెన్ సెక్రటరీగా అనేక పదవులు అలంకరించి ఆ పదవులకే వన్నెతెచ్చిన నటరాజును పలువురు ప్రముఖులు అభినందించారు.

## మొంథా తుఫాన్‌పై అధికారుల అత్యవసర సమావేశం



**కామవరపుకోట, మేజర్‌న్యూస్:** మంథా తుఫాన్ నేపథ్యంలో జిల్లాలో పలు చోట్ల భారీ వర్షాలతో పాటు ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆదివారం సాయంత్రం కామవరపుకోట అధికారులు ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మండల ప్రత్యేక అధికారి డ్వామా పీడీ కెవి. సుబ్బారావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మంథా తుఫాన్ నేపథ్యంలో మండలంలో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. సమావేశంలో తహసీల్దార్ ఎలీషా, ఎంపీడీవో సరళకుమారి, ఎస్సై చెన్నారావు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో ముందుండాలి



**కొయ్యలగూడెం , రూరల్ మేజర్ న్యూస్ :** ఆర్యవైశ్యులంతా ఏకం కావాలి అని కొయ్యలగూడెం పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మాటూరి సుధీర్ పేర్కొన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద ఆదివారం కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, యువతులకు సాంప్రదాయ వస్త్రధారణ పోటీలు, విద్యార్థులకు ఆటల పోటీలు, నిర్వహించి,పోటీలలో గెలుపొందిన వారికి అతిథులుగా విచ్చేసిన పెద్దల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. పంచాయతీ ప్రథమ సర్పంచ్ స్వర్గీయ కొల్లూరి విశ్వేశ్వరరావు కొయ్యలగూడెం పట్టణ అభివృద్ధికి కోట్లాది రూపాయల ఆస్తులను దానం చేయడంతో, ఆయనను స్మరించుకుంటూ కొద్ది నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కంభంపాటి సాయి కృష్ణ, సొలస సుధాకర్, ఉమామహేశ్వరరావు, ఆర్యవైశ్యులంతా కుటుంబాల సమేతంగా పాల్గొన్నారు.

## జాతీయ రహదారికి మరమ్మతులు చేయించిన ఎస్ఐ క్రాంతి కుమార్

**– తమకెందుకులే అని వదిలేసిన జాతీయ రహదారి అధికారులు**





**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** జాతీయ రహదారిలో గుంతలు చెరువుల గా మారినా తమకి ఎందుకులే అని జాతీయ రహదారి అభివృద్ధి అధికారులు నిర్లక్ష్యంగా వదిలేస్తే ! స్థానికులు వాహన చోదకుల కష్టాలను గుర్తించిన స్థానిక ఎస్సై క్రాంతి కుమార్ తన సొంత ఖర్చులతో రహదారికి మరమ్మతులు చేయించి శభాష్ అనిపించుకుంటున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు జాతీయ రహదారిపై భారీగా గోతులు ఏర్పడి గోతులనిండా నీటితో ఉండడంతో వాహనాలు రాకపోకలకు ఇబ్బందిగా మారింది. పరిస్థితిని గమనించిన సబ్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ తన సొంత ఖర్చులతో రహదారికి మరమ్మతులు చేయించారు. ఇప్పటికైనా జాతీయ రహదారి అభివృద్ధి అధికారులు స్పందించి శాశ్వతంగా రహదారికి మరమ్మతులు చేయాలని స్థానికులు వాహన చోదకులు కోరుతున్నారు.

అందరి సమస్య తన సమస్యగా భావించి గతంలో కూడా రహదారికి మరమ్మత్తులు చేసిన సబ్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ ను పలువురు అభినందించారు.

# 'మొంథా' తుఫాన్‌తో ప్రజలు,అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**– శాసనసభ్యులు చిర్రి బాలరాజు**



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** బంగాళాఖాతంలో ఏర్పడ్డ మొందా తుఫాన్ కారణంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలని శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఆదేశించారు. ఆదివారం బర్రింకలపాడు క్యాంపు కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేశారు.ఈ నెల 27, 28, 29 తేదీల్లో తుఫాన్ తీరం దాటే సమయంలో అతి భారీ వర్షాలు కురుస్తాయని 70 నుంచి 100 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖల హెచ్చరికల నేపథ్యంలో అధికారులు రక్షణ చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు సూచించారు. తీరం దాటే సమయంలో వర్షం కురిసే సమయంలో రైతులు, కూలీలు,వ్యాపారస్తులు సాధారణ ప్రజలు అవసరమైతే తప్ప బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వాగులు, కాలువలు పొంగి పొర్లే సమయంలో వాటిని దాటే ప్రయత్నం చేయకూడదని హెచ్చరించారు.తుఫాన్ ప్రభావం సమయంలో ఎవరూ ప్రమాదంలో పడకుండా ఉండేలా స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బాలరాజు సూచించారు.

# బాధితుడికి మానవత చేయూత



**కొయ్యలగూడెం రూరల్,మేజర్‌న్యూస్ :** ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి స్వచ్ఛంద సేవా సంస్థల వారు ముందుకు రావాలని మానవతా సంస్థ అధ్యక్షులు మందపాటి. రామకృష్ణ పేర్కొన్నారు. స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన ముప్పిడి విజయ్ ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురి కావడంతో అతని వైద్య ఖర్చు నిమిత్తం రూ. 3వేలు అందజేశారు.స్వచ్ఛంద సేవా సంస్థల వారు చేస్తున్న సేవలకు ఎంతోమందికి లబ్ధి చేకూరుతుందని ,ఆపదలో ఉన్న మమ్ములను ఆదుకోవడానికి ముందుకు వచ్చిన మానవతా సంస్థ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు విజయ్ కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నక్క బాబి, రాము, ముప్పనపల్లి వెంకటేశ్వరరావు, వి ఎస్ ఎన్ స్వామి, షేక్ బాషా, తీగిరిపల్లి చంటి, మోహన్ రావు, రమేష్, మట్టే శ్రీను, ఎస్ బి జి శేఖర్, నిడదవోలు. రామారావు పాల్గొన్నారు.

## ఏఎంసి సభ్యులకు అభినందనలు తెలిపిన అంబేద్కర్ ఆలోచనా వేదిక కన్వీనర్



**నరసాపురం,మేజర్ న్యూస్:** వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గముగా ఆదివారం ప్రమాణ స్వీకారం కొల్లా బత్తుల ఆనంద రాణి, నరసింహారావు దంపతులకు అంబేద్కర్ ఆలోచన వేదిక కన్వీనర్ మట్టా సుధీర్ మోహన్ అభినందనలు తెలియచేశారు.వీరిని గజమా లతో సత్కరించి భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సుధీర్ మోహన్ ఆకాంక్షించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అధికారులు, కూటమి నాయకులతో సమన్వయం చేసుకొని పరిష్కరించాలని కోరారు.

## రామ భక్తులకు ఎమ్మెల్యే బాలరాజు భోజనం వితరణ

**– లోక కళ్యాణార్థం ధార్మిక చైతన్యం పాదయాత్ర**



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** భద్రాచలం పాదయాత్రగా వెళుతున్న రామ భక్తులకు ఆదివారం మధ్యాహ్నము స్థానిక శాసనసభ్యులు చిర్రి బాలరాజు భోజనం వితరణ అందజేశారు. బుట్టాయిగూడెం మండలం కండ్రిగగూడెం నుంచి 150 మంది రామ భక్తులతో భద్రాచలంలోని రాముని దర్శనానికి పాదయాత్రగా వెళుతున్న రామ భక్తులకు మండలంలోని పి నారాయణపురంలో మధ్యాహ్నం శాసనసభ్యులు చిర్రి బాలరాజు భోజనం అందించారు. అలాగే సాయంత్రం రామ భక్తులు పాదయాత్ర జీలుగుమిల్లికి చేరుకోగానే గ్రామ పెద్దలు కక్కిరాలఅప్పారావు అల్పాహారం,మజ్జిగని వితరణ చేసారు.రామ భక్తులచే ఇక్కడ పూజ భజన కార్యక్రమం జరిగింది.రామభక్తులు శ్రీరామ నామ సంకీర్తనలతో జైశ్రీరామ్ నినాదాలతో అశ్వరావుపేట మీదుగా పాదయాత్ర కొనసాగింది.ఈ పాదయాత్ర నిర్వాహకులు, షిరిడి సాయిబాబా ఆలయ స్వామీజీ దయ్యాల సీతారామాంజనేయులు, భజన గురువు బాలు, కక్కిరాల అప్పారావు, కక్కిరాలజ్యోతి, మురళి, కే రాము వేదుల జనార్దన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి

**– ఎంపీ పుట్ట మహేష్ కుమార్‌కు ఎమ్మెల్యే చిర్రి వినతి**



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** పోలవరం నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలపై, కేంద్ర నిధుల వినియోగం, రహదారులు, విద్యుత్, తాగునీటి సమస్యలు, గిరిజన ప్రాంతాల మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్ర నిధులు మంజూరు చేయాలని ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ కుమార్ యాదవ్ ను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కోరారు.ఆదివారం ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ కుమార్ యాదవ్ ను కలిసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నియోజకవర్గంలోని పలు ప్రాజెక్టులకు కేంద్ర సహాయం అవసరమని ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని సాగు నీటి సదుపాయాల విస్తరణ, రహదారి విస్తరణ పనులు, విద్యా సంస్థల అభివృద్ధి వంటి అంశాలను ప్రాధాన్యంగా ప్రస్తావించారు.ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ ప్రజల అవసరాలు, అభివృద్ధి అంశాలను సానుకూలంగా స్పందించిన ఎంపీ కేంద్ర స్థాయిలో తగిన సహకారం అందించడానికి హామీ ఇచ్చారు. ప్రజల సంక్షేమం కోసం ఇద్దరు ప్రజాప్రతినిధులు కలిసి సమన్వయంతో పనిచేయాలని కోరుకున్నట్లు వెల్లడించారు.

## పండిత సభామండప నిర్మాణానికి రూ.25 వేలు సాయం చేసిన టిడిపి నేత శ్రీధర్



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం శ్రీ గాయత్రి బ్రాహ్మణ పురోహిత సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న పండిత సభామండప నిర్మాణానికి 25 వేల రూపాయలు ఆర్థిక సాయం చేసిన రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గొర్రెల శ్రీధర్. స్వర్గీయ గొర్రెల లక్ష్మీనారాయణ పేరు మీద 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించినట్లు శ్రీధర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ సబ్నీజు కృష్ణమోహన్, ప్రయాగ కిషోర్ శర్మ, నుదురు మాటి శివకుమార్ శర్మ, కందుకూరి శివ, అనుముల ఫణిశంకర్ తదితరులు పాల్గొని గొర్రెల శ్రీధర్ కుటుంబానికి ఆశీర్వచనాలు అందించారు.

## నేడు జరగవలసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు






**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** మొంథా తుఫాను కారణంగా 27,28, 29 తేదీలలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశానుసారం ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పురపాలక సంఘ కమిషనర్ ఏసుబాబు ఒక ప్రకటనల్లో తెలియజేశారు. వర్ష సమయంలో కరెంటు స్తంభాలు పబ్లిసిటీ హోర్డింగ్‌లు చెట్లు నేలకోలే ప్రమాదం ఉన్న కారణంగా విద్యుత్తుకు నీటి సరఫరాకు అవాంతరం ఏర్పడవచ్చు అని ప్రజలందరూ కాచి చల్లార్చిన మంచినీటిని తాగాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.అత్యవసర పరిస్థితులలో 08818 224188 ను సంప్రదించాలని సూచించారు.

## మత్స్యకారులు వేటకు వెళ్ళవద్దు

**– కలిదిండి లంక గ్రామాలను అప్రమత్తం చేసిన ఎమ్మెల్సీ జయమంగళ**



**కలిదిండి /కైకలూరు మేజర్ న్యూస్ :** బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుపాను కాకినాడ పరిసరాల్లో తీరాన్ని దాటే అవకాశం ఉన్న నేపథ్యంలో కైకలూరు నియోజకవర్గంలో ప్రజలను అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ కోరారు. ఆదివారం కలిదిండి మండలం పెదపుట్లపూడి, అప్పారావుపేట, పెదలంక పల్లిపాలెం, మట్టగుంట, కొండంగి పల్లిపాలెం ప్రాంతాల్లో ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ పర్యటించి ఆయా గ్రామాల ప్రజలకు మొంథా తుపాను ప్రభావం రాబోయే 3 రోజులు చాలా తీవ్రంగా ఉంటుందని,ముప్పు ముంచుకొస్తోందని, జాగ్రత్తలు తీసుకోవాలని అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లపు ప్రాంతాల్లో ఉండే ప్రజలను సురక్షితంగా ఉంచేందుకు తగిన చర్యలు అధికారులు చేపట్టాలన్నారు. మత్స్యకారులు వేటకు వెళ్ళవద్దు అని సూచించారు. వాతావరణ శాఖ హెచ్చరికలను ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. పిల్లల భద్రత దృష్ట్యా ఈనెల 30వ తేదీ వరకు పాఠశాలలు, కళాశాలలకు సెలవులు ప్రకటించారని గుర్తుచేశారు. కలిదిండి, చిన్న తాడినాడ గ్రామాల్లో తుపాను కేంద్రాలు ఏర్పాటుచేసి ప్రజల కోసం అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. ఆయన వెంట కూటమి నేతలు బెల్లంకొండ వెంకన్న బాబు,ముద్దం భోగేశ్వరరావు,దున్న బోగేశ్వరరావు ,రెడ్డి శ్రీనివాస్ చక్రవర్తి, ఆంద్రాజు శ్రీనివాసరావు, కొల్లాటి కొత్త రాజు,తదితరులు పాల్గొన్నారు.

# మంథా తుఫాను పై అధికారులతో సమావేశం



**కుక్కునూరు,మేజర్ న్యూస్:** మండలంలో తాసిల్దార్ కార్యాలయం నందు 'మంథా 'తుఫాను కారణంగా మండల అధికారులతో మండల ప్రత్యేక అధికారి బుజ్జి బాబు అత్యవసర సమావేశం నిర్వహించారు తుఫాను ప్రభావం రెండు రోజులు పాటు ఎక్కువగా ఉంటుందని అధికారులందరూ అందుబాటులో ఉండాలని అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ బుజ్జి బాబు అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తుఫాను ప్రభావం వల్ల ఎవరికి ఇబ్బంది కలగకుండా అధికారులు ముందస్తు ఏర్పాట్లు చూసుకోవాలని ప్రత్యేక అధికారి బుజ్జి బాబు ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రభుత్వ ,ప్రైవేటు మేనేజ్మెంట్ వారితో సహా ఎవరైనా రెండు రోజుల నందు స్టడీ క్లాసులని అదనపు తరగతులను నిర్వహించ వద్దు అన్నారు హాస్టల్‌లో విద్యార్థులను ఎట్టి పరిస్థితుల్లో బయటకు పంపవద్దని హాస్టల్ వార్డెన్లకు ఆదేశాలు చేశారు మెడికల్, విద్యుత్ శాఖ సంబంధించిన అధికారులు తుపాన్‌కి అప్రమత్తంగా ఉండాలని అన్నారు.అవసరం అయితే ప్రత్యేక సిబ్బందిని ఉపయోగించి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమేష్ బాబు,ఎస్సై రాజా రెడ్డి,ఏ ఈ విరస్వామి అగ్రికల్చర్ ఆఫీసర్ బాలాజీ,ఎలక్ట్రిసిటీ ఏఈ పాప రావు, విద్యాశాఖ,ఫైర్ , ఎంపిడిఓ ,విఆర్ఓలు, మెడికల్ డిపార్ట్మెంట్ అన్ని శాఖ అధికారులు పాల్గొన్నారు.

# డ్రైన్ పై కూలిపోయిన వంతెనను పరిశీలించిన జిల్లా కలెక్టర్






**కలిదిండి,మేజర్‌న్యూస్:** కలిదిండి మండలం లొల్ల డ్రైన్ పై కూలిపోయిన వంతెనను ఆదివారం అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పరిశీలించారు.ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, కూలిపోయిన డ్రైన్‌ను దాటే ప్రయత్నం చేయవద్దని, మొంథా తుఫాన్ కారణంగా కైకలూరు నియోజకవర్గంలో రాబోయే 3 రోజులపాటు తీవ్రమైన గాలులు,భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు అధికారులతో సహకరించి ముంపు ప్రాంత ప్రజలు సురక్షిత ప్రాంతాలను రావాలన్నారు. తూఫాన్ తీరం దాటే సమయంలో మంగళవారం తీవ్రమైన గాలులు, భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందని, ఆ సమయంలో ప్రజలు ఇళ్ల నుండి బయటకు రావద్దన్నారు. చెరువుల వంటి ప్రదేశాల వద్దకు వెళ్లవద్దని, మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకుండా అధికారులు అప్రమత్తం చేయాలన్నారు.తూఫాన్ ప్రమాదం తొలగిన వెంట దెబ్బతిన్న వంతెన స్థానంలో మూడు రోజులలో తాత్కాలిక వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అంతకుముందు పెదయడ్లగాడి వంతెన వద్ద వరద పరిస్థితిని కలెక్టర్ వెట్రిసెల్వి పరిశీలించారు.కలెక్టర్ వెంట ఎంఎల్‌సిజయమంగళ వెంకట రమణ,అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, తహసీల్దార్, ఎంపిడిఓ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కార్తిక వన సమారాధనతో ఆధ్యాత్మిక శోభ

**– శ్రీవాసవి ఆర్యవైశ్య కార్తీక వన సమారాధనను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు**

**– సాంప్రదాయబద్ధంగా దుర్గా సప్తశాతి చండీ హోమం**





**భీమవరం,మేజర్‌న్యూస్:**కార్తీక వన సమారాధన అనేదికార్తీకమాసంలో బంధుమిత్రులతో కలిసి మెలసి ఉండే ఒక పండుగ అని, ఇది ప్రకృతితో మనిషికి ఉన్న బంధాన్ని గుర్తుచేసే ఒక ఆచారమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మార్కెట్ యార్డ్‌లో ఆదివారం శ్రీవాసవి ఆర్యవైశ్య కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా కార్తీక దామోదర పూజ, నవ చండీ పారాయణ, సామూహిక కుంకుమార్చనలు, 54 మంది దంపతులచే దుర్గా సప్తశాతి చండీ హోమం నిర్వహించారు. ఎమ్మెల్యే అంజిబాబు పూజా కార్యక్రమంలో పాల్గొని కార్తీక వన సమారాధనను ప్రారంభించారు. కార్తీక వన సమారాధనతో ఆధ్యాత్మిక శోభ, ఐక్యమత్యం వెల్లివిరుస్తోందని అన్నారు. ఇటువంటి కార్తీక వన సమారాధనకు ప్రతి ఏడాది నిర్వహించడం శుభ పరిణామమని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. అనంతరం ఎమ్మెల్యే అంజిబాబు ను సేవా సంఘం సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో శ్రీవాసవి ఆర్యవైశ్య కార్తీక వన సమారాధన సేవా సంఘం ప్రెసిడెంట్ చక్కా సుబ్బారావు, సెక్రటరీ టంగుటూరి అది వెంకట నారాయణ, ఇడపలపాటి రామ సుధాకర్, పరుచూరి నాగేశ్వరరావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్ర స్వామి ప్రాంగణంలో మద్యం తాగుతున్న ఇద్దరిపై కేసు



**కామవరపుకోట,మేజర్‌న్యూస్:**మండల కేంద్రమైన శ్రీ కోట వీరభద్ర స్వామి ఆలయం ముందు ప్రాంగణంలో ఉన్న ఓపెన్ ప్లేసులో మద్యం తాగుతున్న ఇద్దరిని అదుపులోకి తీసుకుని వారిపై కేసు నమోదు చేసినట్టు తడికలపూడి ఎస్సై చెన్నారావు తెలిపారు.ఆదివారం సాయంత్రం చెన్నారావు గుడి ప్రాంగణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయగా అక్కడ ఓపెన్ ప్లేసులో డ్రింక్ చేస్తోన్న ఇద్దరిని పట్టుకుని కేసు నమోదు చేశారు. పవిత్రమైన వీరభద్ర స్వామి ఆలయం వద్దకు వేలాదిగా భక్తులు వస్తూ ఉంటారని,ఈ ఆలయ పరిసర ప్రాంతాల్లో ఎవ్వరూ కూడా మద్యం సేవించడంతో పాటు ఎలాంటి అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడరాదని హెచ్చరించారు.

## ప్రకృతి విపత్తు వల్ల ప్రజలకు ఎటువంటి నష్టం జరగకుండా చూడాలి

**– అధికారులు,ప్రజా ప్రతినిధులకు ఎమ్మెల్యే మద్దిపాటి ఆదేశం**



**ద్వారక తిరుమల,మేజర్ న్యూస్:** ప్రకృతి విపత్తు వల్ల ప్రజలకు ఎటువంటి నష్టం జరగకుండా అధికారులు ప్రజా ప్రతినిధులు అప్రమత్తగా ఉండాలని శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజుకోరారు.గోపాలపురం నియోజక వర్గంలోని అన్ని మండలల,గ్రామస్థాయిల అధికారులు, గ్రామ ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ఈవిపత్తును ఎదుర్కోవటానికిసిద్ధంగా ఉండాలని, ఆదేశాలు జారీచేశారు.ఎక్కడ ఏఅవసరం ఉన్న ప్రభుత్వ బిల్లులతో పని లేకుండా అవసరమైన అన్ని ఖర్చులు తానే భరిస్తామని హామీ ఇచ్చారు. ఎక్కడైనా పునరావాస కేంద్రాల్లో అవసరమైన ఆహారంను ద్వారక తిరుమల దేవస్థానం వారితో ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు.నియోజక వర్గంలోని 4మండలాల్లో అన్ని మండల స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు అన్ని విభాగాల ప్రభుత్వ సిబ్బంది,నాయకులతో టెలికాన్ఫరెన్స్, నిర్వహించారు.

తుఫాన్ విపత్తును ఎదుర్కోవటానికి ప్రభుత్వం అన్ని రకాలుగా సిద్ధంగాఉందిఅని ఆయన అన్నారు. కావున నియోజకవర్గంలోని మండల గ్రామ స్థాయి అధికారులు నాయకులందరూ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి, విపత్తును ఎదుర్కోవడానికి కావలసిన అన్ని వనరులను సమకూర్చుకోవాలని ఎక్కడ ఏ అవసరం ఉన్న తనకు వెంటనే తెలియజేయాలని ఆయన అన్నారు.ఎలాంటి ఆస్తి ప్రాణ నష్టం జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు.

## కేంద్ర మంత్రి రామ్మోహన్ కుమారుడి నామకరణ వేడుకకు హాజరైన ఎంపీ



ఏలూరు/ఢిల్లీ,మేజర్ న్యూస్ : కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కుమారుడి నామకరణ వేడుక ఢిల్లీలో ఘనంగా జరిగింది. ఢిల్లీలోని అక్బర్ రోడ్డులో మంత్రి నివాసంలో జరిగిన వేడుకకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి తెలుగు రాష్ట్రాలకు చెందిన నేతలతో పాటు,పలువురు కేంద్ర మంత్రులు, ఎంపీలు హాజరయ్యారు.

## శ్రీవెంకటేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి కృషి చేయాలి

**– ఎమ్మెల్యే అంజిబాబును కలిసిన ట్రస్ట్ బోర్డు సభ్యులు**



**భీమవరం,మేజర్ న్యూస్:** దేవాలయాల అభివృద్ధికి ట్రస్ట్ బోర్డు సభ్యులు కృషి చేయాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భీమవరం జెపి రోడ్డులోని శ్రీపద్మావతి వెంకటేశ్వర స్వామి దేవస్థానంకు నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యే అంజిబాబు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మీను మర్యాద పూర్వకంగా కలిశారు.ఆలయ ఛైర్మన్‌గా మంతెన రామ్ కుమార్ రాజు, పాలకవర్గ సభ్యులుగా వి.సుబ్రహ్మణ్యశర్మ, వి శ్యామలవతి, కె దుర్గాప్రసాద్, ఎం వెంకట లక్ష్మి,ఐ నాగలక్ష్మి,ఎం సత్యనారాయణ, యు సత్యనారాయణ రాజు, జి వెంకటరమణ, ఎం కాశీ విశ్వనాధరాజు, బి.రాణిలు కలిశారు.ఎంతో ప్రతిష్ఠ చెందిన దేవాలయం వెంకటేశ్వరస్వామి దేవాలయమని,భక్తులకు మెరుగైన సౌకర్యాలను కల్పించాలన్నారు.

## అర్ధరాత్రియైనా అప్రమత్తంగా ఉండాలి

**: ఐటీడీఏ పీవో నాయక్**



**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:** అర్ధరాత్రియైన అధికారులు అలర్ట్ గాఉండాలని సోషల్ మీడియాలో వచ్చేంతవరకు తెలియకుండా ఉండకూడదని ఐటీడీఏ పీవో రాములు నాయక్ తెలిపారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద అన్ని శాఖల అధికారులతో అత్యవసర సమావేశంఆదివారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా పిఓ రాములు నాయక్ మాట్లాడుతూ మొంథా తుఫాన్‌నేపథ్యంలో27,28వ తేదీలలోభారీవర్షాలు కురువనున్నాయని తెలియజేశారు.మొంథా తుఫాన్‌ని ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలలోని ప్రజలను సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించాలని పునరావాస కేంద్రాలలో అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మొంథా తుఫాన్ ప్రభావం ఉండడంతోఅధికారులందరూఅప్రమత్తంగా ఉండాలని వారికి కేటాయించిన విధులను బాధ్యతాయుత నిర్వర్తించాలని ఆదేశించారు. తహసిల్దార్ చలపతిరావు మాట్లాడుతూ ప్రజలను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వానికి ఎటువంటి చెడ్డ పేరు రాకుండా సమన్వయంతో పని చేయాలని తెలిపారు.వాగులు పొంగే వైపు ప్రజలు వెళ్ల కుండా సిబ్బంది ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ సమావేశంలో ఎంపీడీవో కుంజా జ్యోతి,ఎస్సై ఉమామహేశ్వర రావు, సిడిపిఓ పద్మావతి, డిప్యూటీ తహసిల్దార్ పాయం రమేష్, సిబ్బంది దేవ ప్రియుడు,వెలుగు ప్రసాద్ వివిధ శాఖల అధికారులు సిబ్బంది ఉన్నారు.

# తొలి తరం డాక్టర్ బూసి అంజయ్య ఇక లేరు



ఏలూరు,మేజర్ న్యూస్ : దెందులూరు మండలం కొవ్వలి గ్రామానికి చెందిన తొలితరం డాక్టర్ బూసి అంజయ్య (85) ఏలూరు చాణిక్యపురి కాలనీలో శుక్రవారం మృతి చెందారు. 1964లో ఎం.బి.బి.ఎస్ పూర్తి చేసిన వెంటనే ఆయన ఆర్మీ మెడికల్ కార్ప్స్ లో వైద్యులుగా ఐదు సంవత్సరాల పాటు సేవలందించారు. 1969లో రాష్ట్ర ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖలో మెడికల్ ఆఫీసర్ హోదాలో ప్రవేశించి 1997లో జాయింట్ డైరెక్టర్ హోదాలో పదవీ విరమణ పొందారు. తన సర్వీసులో ఏలూరు, ఖమ్మం, నిజామాబాద్, శ్రీకాకుళం,తదితర ప్రాంతాల్లో సేవలందించారు. సమయ పాలనకు నిలువెత్తు నిదర్శనంగా పేరుగాంచిన డాక్టర్ అంజయ్య తన సర్వీసులో జిల్లా స్థాయి నుంచి జాతీయస్థాయి వరకు అనేక అవార్డులను అందుకున్నారు.తన సర్వీసు మొదటి నుంచి చివరి వరకు విధులకు ప్రతిరోజు అరగంట,గంట ముందే ఉండేవారని తన సబార్డినేట్స్గా సేవలందించిన విశ్రాంత ఉద్యోగులు అంజయ్య పార్థివ దేహం వద్ద గుర్తు చేసుకున్నారు.సర్వీసులో ఉన్న రోజుల్లో ఇటు వైద్య ఆరోగ్య సేవలు అందిస్తూనే ఏపీ సివిల్ అసిస్టెంట్ సర్జన్స్ అసోసియేషన్ ,ఏపీ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్, ఎస్సీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ,తదితర ఉద్యోగ సంఘాల్లో జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయి పదవుల్లో సేవలందించారు.

పదవి విరమణ అనంతరం ఏలూరులోని ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థలో వైద్యాధికారిగా పనిచేశారు.డాక్టర్ అంజయ్యకు భార్య, ఇద్దరు కుమారులు , ఒక కుమార్తె ఉన్నారు.

పెద్ద కుమారుడు సురేంద్ర వ్యాపార రంగంలో స్థిరపడగా, చిన్న కుమారుడు ఐ.ఎఫ్.ఎస్. అధికారిగా సేవలందిస్తున్నారు.

– పలువురు నివాళులు – డాక్టర్ అంజయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి,వారికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ అంజయ్యకు ఘన నివాళులర్పించిన ప్రముఖుల్లో మాజీ మంత్రి,రాజాం శాసనసభ్యులు కొండ్రు మురళి , ఇంటర్నేషనల్ లైన్స్ క్లబ్స్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గవర్నర్ పాపారావు నాయుడు,పూర్వ గవర్నర్ కాకరాల వేణుబాబు ,ఎస్.ఎం.సి విద్యాసంస్థల అధినేత అవినాష్ రాజు, బహుజన ఆఫీసర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు,ఎన్జీవో సంఘం పశ్చిమ గోదావరి జిల్లా పూర్వ అధ్యక్షులు లాం విద్యాసాగర్ ,లైన్స్ నాయకులు ఎన్వీ సురేష్ కుమార్ ,కొవ్వలి గ్రామస్తులు స్వామిదాసు,సాల్మన్ రాజు,పలువురు అధికారులు,ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

## ఎల్వీపీఈఐ ప్రాథమిక నేత్ర సంరక్షణా కేంద్రం ప్రారంభం






పెదవేగి,మేజర్ న్యూస్ : ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్వీపీఈఐ) తమ 279వ ప్రాథమిక నేత్ర సంరక్షణా కేంద్రమును ఆదివారం పెదవేగి మండలం వంగూరు గ్రామంలో ప్రారంభించారు. వంగూరు గ్రామంలోని కాసరనేని గోపాల కృష్ణయ్య క్యాంపస్‌లో ఏర్పాటుచేసిన ఈ సెంటర్‌ను రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు కె.దమయంతి,కే.రాజు కె.విద్యాసాగర్ అందించిన విరాళాలు, సహకారంతో స్థాపించారు. ఈ సందర్భంగా ఎల్ వీ ప్రసాద్ నేత్రవైద్య విజ్ఞాన సంస్థ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ గుల్లపల్లి నాగేశ్వరావు మాట్లాడుతూ వంగూరు గ్రామం,పరిసర ప్రాంతాల ప్రజలకు అత్యున్నతమైన నేత్ర సంరక్షణా సేవలను అందించాలనే దృక్పథం తో ఈ నూతన విజన్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఈవిజన్ సెంటర్ విజయవాడలోని కోడే వెంకటాద్రి చౌదరి క్యాంపస్‌లోని ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ (ఎల్ వీపీఈఐ) నకు అనుబంధంగా పనిచేస్తుందన్నారుఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి సుజాత రావు, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి అరుణ,డాక్టర్ జి.యన్ రావు,జి ప్రతిభా రావు, డాక్టర్ రాజీవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వై.వీ.లంక రోడ్డుకు త్వరలో మరమ్మతులు : మంత్రి నిమ్మల హామీ



యలమంచిలి,మేజర్ న్యూస్ : మండలం లోని వై వి లంక గ్రామంలో ఇటీవల పలు అభివృద్ధి పనులు శంకుస్థాపన చేసేందుకు విచ్చేసిన మంత్రి నిమ్మలకు వైవి లంక రహదారికి మరమ్మతులు చేపట్టాలని కోరుతూ ప్రజలు వినతిపత్రం సమర్పించారు. దీంతో ఆయన ఈ సమస్యపై స్పందించి మాట్లాడుతూ మండలంలోని చించి నాడ,మే డపాడు మీదుగాగా వైవి కు వెళ్లే రహదారికి పునర్నిర్మాణం చేసేందుకు ఇప్పటికే సుమారు రూ. 8 కోట్లు ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. మరమ్మతులు చేపట్టి సమస్య పరిష్కరిస్తానని రాష్ట్ర జలవనుల అభివృద్ధి శాఖ మంత్రి మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమ బిజెపి నాయకులు ఉన్నమట్ల కబర్ది, వినతి పత్రం సమర్పించిన వారిలో సిపిఎం నాయకుకు లు మాచవరపు సుబ్బారావు, గుబ్బల విష్ణు, చల్ల బోయిన త్రిమూర్తులు తదితరులు ఉన్నారు.

## మాజీ ఎంపీటీసీ సత్తిబాబు కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు



యలమంచిలి,మేజర్ న్యూస్ : మండలంలోని వైవిలంక గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ నార్ని సత్తిబాబు తల్లి సత్యవతి (80) ఇటీవల వృద్ధాప్యంతో మృతి చెందారు. సత్తిబాబు కుటుంబాన్ని ఆదివారం పలువురు నాయకులు పరామర్శించారు.ఈ కార్యక్రమంలో యలమంచిలి సొసైటీ అధ్యక్షులు బొప్పన హరి కిషోర్,సిపిఎం మండల కార్యదర్శి కె.బాలరాజు,ఎం సుబ్బారావు, వై వి లంక గ్రామ సర్పంచ్ ఈద ప్రమీల సువర్ణ రాజు,డివైఎఫ్ఐ జిల్లా నాయకులు తెన్నేటి స్టాలిన్ పల్లేరు వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఐరన్ అండ్ స్టీల్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాలు



పెనుగొండ,మేజర్ న్యూస్: పెనుగొండ మార్కెట్ యార్డులో ట్రంక్ పెట్టెల అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్తీక మాస వనభోజనాలు జరిగాయి. ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయుడు, యువ నాయకుడు పితాని వెంకట్ ముఖ్య అతిథిగా హాజరై, సంఘ సభ్యులను అభినందించారు.ఈ సందర్భంగా పితాని వెంకట్ మాట్లాడుతూ,సంఘం ఐక్యతతో ముందుకు సాగుతూ రైతు, వ్యాపార వర్గాల సంక్షేమం కోసం చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఆయన ఆచంట నియోజకవర్గ అభివృద్ధిపై తండ్రి ప్రారంభించిన సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లే బాధ్యత ప్రతి యువకుడిదని అన్నారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కుడిపూడి శ్రీనివాస్ సమాఖ్య అభివృద్ధికి అందరి సహకారం కీలకమని పేర్కొన్నారు. అనంతరం సంఘ సభ్యులందరూ సోదరభావంతో వనభోజనాలను ఆస్వాదించారు.

# తుఫాన్ ప్రభావంతో అప్రమత్తమైన అధికారులు





– ఆదేశాలను నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు : ఎంపిడిఓ

కైకలూరు,మేజర్ న్యూస్ : మంథా తుఫాను నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శులకు కైకలూరు మండల పరిషత్ కార్యాలయం నుండి తగు ఆదేశాలు జారీ చేశారు. మంథా తుఫాను ప్రభావం దృష్ట్యా మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఎంపిడిఓ రాజబాబు ఆదేశించారు. తుఫాను సమయంలో ప్రజల భద్రత, అవసరమైన సేవల నిర్వహించాలన్నారు. గ్రామంలోని ప్రతి కార్యదర్శి తమ పంచాయతీ పరిధిలో వాతావరణ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించి, ప్రమాద పరిస్థితులను పసిగట్టాలన్నారు. చెట్లు, విద్యుత్ తీగలు, వరద ,ఈదురుగాలులు మొదలైనవి. ఉంటే వెంటనే ఎంపీడీవో కార్యాలయానికి సమాచారం అందించాలని తెలిపారు. గ్రామ ప్రజలకు తుఫాను తీవ్రత, ప్రభుత్వ సూచనలు, అవసరమైన జాగ్రత్తల గురించి అవసరమైతే మైక్ ప్రచారం ద్వారా అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఎటువంటి అత్యవసర పరిస్థితి ఏర్పడినా వెంటనే మండల ఎంపీడీవో కి,తాసిల్దారికి సమాచారం అందించాలని అన్నారు.ఈ సూచనలను అత్యవసరంగా అమలు చెయ్యాలి.ఎటువంటి నిర్లక్ష్యం కనబరిస్తే కఠిన చర్యలు తీసుకోబడతాయని మండల పరిషత్ అభివృద్ధి అధికారి హెచ్చరించారు.

## నేడు ఏలూరుకు ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ రాక



ఏలూరు,మేజర్ న్యూస్ : 'మొంథా' తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలో ముందస్తు ఏర్పాట్లను సమీక్షించేందుకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి ,జిల్లా ఇన్చార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ ఈనెల 27వ తేదీ సోమవారం ఉదయం ఏలూరు రానున్నారని మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికల దృష్ట్యా అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు.

మంత్రి ఏలూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ ను సందర్శించి తుఫాన్ తీవ్రత, ప్రభావం,జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న ముందస్తు చర్యలను అధికారులతో సమీక్షిస్తారు.

# భక్తుల ఆచార వ్యవహారాలకు ప్రతిబింబమే పడమర వీధి జాతర





**– ముడుపు కట్టే తొలిఘట్టంలో**
**ఎమ్మెల్యే బడేటి చంటి,మేయర్ నూర్జహన్,అప్పలనాయుడు**

**ఏలూరు,మేజర్ న్యూస్:** అనాధిగా వస్తోన్న భక్తుల ఆచారవ్యవహారాలకు,వారి మనోభావాలకు సిసలైన ప్రతిబింబమే పడమర వీధి జాతర మహాక్రతువు అని ఎమ్మెల్యే బడేటి చంటి అభివర్ణించారు. ఏలూరు పడమర వీధి జాతర మహోత్సవానికి సంబంధించిన ముడుపు కట్టే తొలిఘట్టాన్ని స్థానిక వంగాయగూడెం సెంటర్‌లో వేంచేసియున్న శ్రీ ఆదిమహాలక్ష్మమ్మ ఆలయం వద్ద అంగరంగ వైభవంగా నిర్వహించారు. డప్పువాయిద్యాలు, చిత్రవిచిత్ర వేషధారణల నడుమ ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బడేటి చంటి,మీనా దంపతులు అమ్మవారికి ముడుపు కట్టే క్రతువును పూర్తిచేశారు. ఈ సందర్భంగా పంబల రామారావు అమ్మవారి కథచెప్పి ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నారు. పెద్దసంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమానికి హాజరుకావడంతో ఆ ప్రాంతంలో జాతర వాతావరణం నెలకొంది. అనంతరం అక్కడే భక్తులనుద్దేశించి ఎమ్మెల్యే బడేటి చంటి ప్రసంగించారు. 150ఏళ్ళ ఘన చరిత్ర కలిగిన హేలాపురి నగరంలో పడమర వీధి జాతర తొలినుండీ ప్రత్యేకంగా నిలుస్తూ వచ్చిందన్నారు. ఇదంతా అమ్మవారి ఆశీర్వాద ఫలితంగానే సాధ్యమైందని పేర్కొన్నారు. ఈసారి ఎమ్మెల్యే హోదాలో జాతరలో పాల్గొనే అవకాశం దక్కడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఏ ప్రాంతానికి ఆ ప్రాంతంలో స్వేచ్ఛాయుత వాతావరణంలో జాతరలను నిర్వహించుకోవచ్చునని, కాకుంటే కొందరు కుట్రదారుల ప్రవేశంతో ఎంతో భక్తిశ్రద్ధలతో జరిగే మహోత్సవంలో విషంచిమ్మే అవకాశం లేకపోలేదని మండిపడ్డారు. అటువంటి వారికి అవకాశం లేకుండా కేవలం భక్తిప్రపత్తులతో నిర్వహించే వారికి మాత్రమే కమిటీల్లో పెద్దపీట వేశారన్న ఎమ్మెల్యే,అటువంటి కుట్రదారుల విషప్రచారాలను ప్రజలు, భక్తులే తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు. ఈసారి దక్షిణపు వీధి స్థానికుల కోర్కె మేరకు ఆ ప్రాంతంలో కూడా జాతర నిర్వహించుకునేందుకు అవకాశం కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే జాతర్లలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జాతర కమిటీల సభ్యులు ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. ఈ విషయంలో అందర్నీ కలుపుకుంటూ కమిటీ సభ్యులు ముందుకెళ్ళాలని ఆయన హితవు పలికారు. ఆర్టీసి విజయవాడ జోన్ – 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ గడిచిన జాతర కంటే ఈసారి మరింత ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ మాట్లాడుతూ సంప్రదాయాన్ని నిలబెడుతూ చేస్తోన్న జాతరలో అందరూ భక్తిశ్రద్ధలతో పాల్గొనాలని, కమిటీ సభ్యులు అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బడేటి బుజ్జి సతీమణి బడేటి రేణుక, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి,కో –ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, టిడిపి సీనియర్ నాయకులు చల్లా సత్య వరప్రసాద్ (కంప్యూటర్ ప్రసాద్) బెల్లపు కొండ కిషోర్, బీజేపీ జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్, పడమర వీధి జాతర కమిటీ గౌరవాధ్యక్షులు చోడే వెంకటరత్నం, అధ్యక్షులు చోడే బాలు, ప్రధాన కార్యదర్శి మధ్యాహ్నపు రామకృష్ణదాసు, కోశాధికారి బత్తుల వెంకటేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జిలు, డివిజన్ ఇంచార్జిలు, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మానవత సంస్థలో 750 సభ్యత్వాలు నమోదు



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ : జంగారెడ్డిగూడెం మానవత స్వచ్ఛంద నెలవారీ సమావేశం గోపాలకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఆయన మాట్లాడుతూ 750 సభ్యత్వాలు చేయించడం జరిగిందని తెలిపారు. ఫ్రీజర్ బాక్సుల గురించి కూడా చర్చించారు. సమావేశంలో మానవత కార్యవర్గ సభ్యులు ఇమ్మంది మాధవరావు, టీ.మధు కుమార్,మహంకాళి రంగ ప్రసాద్, త్రిపుర రమేష్,దల్లి రామాంజనేయ రెడ్డి,పిఏ కృష్ణ మూర్తి,ఎలికే తాతారావు,తడిక మళ్ళ గోపాలరావు,తన్నీరు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతాల అధికారులు తుఫాన్ సహాయక కేంద్రాలు ప్రారంభించాలి

**– నూజివీడు, కైకలూరు నియోజకవర్గాలలో క్లౌడ్ బరస్ట్**
**– ప్రజలను అప్రమత్తం చేయాలి**
**– గోదావరి నదిలో పర్యాటక లాంచీలు నిలిపివేయాలి**
**: కలెక్టర్ వెట్రిసెల్వి టెలి కాన్ఫరెన్స్**



**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లాలో తుఫాన్ ముంపు ప్రాంతాలలో తుఫాన్ సహాయక కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. మొంథా తూఫాన్ పై జిల్లా,మండల అధికారులు,నియోజకవర్గ,మండల ప్రత్యేక అధికారులతో కలెక్టర్ ఆదివారం రాత్రి టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ తూఫాన్ సహాయక కేంద్రాలు ఏర్పాటుచేసిన తుఫాన్ ముంపు ప్రాంతాలలోని ప్రజలను వెంటనే సహాయక కేంద్రాలకు తరలించాలన్నారు. గ్రామాలలో శిధిలావస్థలో ఉన్న భవనాలు, పూరిళ్లను గుర్తించి వాటిలోని ప్రజలను సహాయక కేంద్రాలకు తరలించాలన్నారు. అత్యవసర పరిస్థితిలో వినియోగించేందుకు జెసిబి, చెట్లు కట్ చేసే యంత్రాలు, ఇసుక బస్తాలు, అంబులెన్స్ లను ఉంగుటూరు, కలపర్రు టోల్ ప్లాజాల వద్ద,దేవరపల్లి, జీలుగుమిల్లి జాతీయ రహదారి వెంబడి సిద్ధంగా ఉంచడం జరిగిందని, అత్యవసర సమయంలో వినియోగించుకోవాలన్నారు. ఆర్ అండ్ బి., విద్యుత్, పంచాయతీరాజ్ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. సెల్ ఫోన్ టవర్ల వద్ద నెట్ వర్క్ నకు అంతరాయం కలగకుండా జెనరేటర్‌లు సిద్ధంగా ఉంచాలని, అవసరమైన డీజిల్ కూడా ఉంచాలని, వీటిని సంబంధిత తహసీల్దార్లు తనిఖీ చేయాలన్నారు. గోదావరి నదిలో పర్యాటక లాంచీలను నిలిపివేయాలని పర్యాటక అధికారిని కలెక్టర్ ఆదేశించారు. తూఫాన్ సమయంలో నూజివీడు, కైకలూరు నియోజకవర్గాలలో క్లౌడ్ బరస్ట్ రీతిలో భారీవర్షం కురవవచ్చుని, ఆ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలనీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముంపు ప్రాంతాలలో ప్రజలను రక్షించేందుకుగాను బోట్లు, గజ ఈతగాళ్లను సిద్ధం చేయాలనీ జిల్లా అగ్నిమాపక అధికారులను కలెక్టర్ ఆదేశించారు. తూఫాన్ ప్రభావం ముగిసే వారుకు కంట్రోల్ రూంలు 24 గంటల పాటు పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఆర్డీఓలు అచ్యుత్ అంబరీష్, రమణ, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ



**చింతలపూడి,మేజర్ న్యూస్:** మండలంలోని దేశవరం గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి జిల్లా అధ్యక్షులు, కైకలూరు మాజీ శాసనసభ్యులు. దూలం నాగేశ్వరరావు, మచిలీపట్నం పార్లమెంట్ పరిశీలకులు జెట్టి గురునాథ రావు ,వైఎస్ఆర్‌సిపి జిల్లా ఉపాధ్యక్షురాలు జానకి రెడ్డి, జడ్పీటీసీ నీరజ సుధాకర్ ,ఎంపీపీ రాంబాబు ,లింగపాలెం మండల అధ్యక్షులు శాంతారాం, సర్పంచ్ భూపతి, పాల్గొన్నారు. ఈరోజు చింతలపూడి మండలం దేశవరం గ్రామంలో ఈ కార్యక్రమం జరిగింది. పేదలకు ఉచిత వైద్యం అందించాలనే లక్ష్యంతో, అలాగే పేద విద్యార్థులకు ఉచిత వైద్యవిద్య అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించిన 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరించే ప్రయత్నాలను వైయస్ఆర్ సీపీ బలంగా వ్యతిరేకిస్తోంది. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుతో, ప్రజల ఆరోగ్యం విద్యను కాపాడే ఈ పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, పలువురు ముఖ్య నేతలు, రాష్ట్ర,జిల్లా, నియోజకవర్గం,మండల అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యదర్శిలు ,మండల కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు చింతలపూడి మండలం నుండి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే రోషన్ కుమార్



**జంగారెడ్డిగూడెం మేజర్ న్యూస్:** మొంథా తుఫాన్ సమయంలో ప్రజలు అతి జాగ్రత్తగా అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ విజ్ఞప్తి చేశారు తుఫాన్ సమయంలో ప్రజలకు సంబంధిత శాఖల అధికారులు,కూటమి నాయకులు, కార్యకర్తలు అండగా నిలబడాలని ఎమ్మెల్యే కోరారు. ఆదివారం ఆయన విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆంధ్రప్రదేశ్ పై మంతా తుఫాన్ దూసుకు వస్తుండడంతో తీర ప్రాంతంలో అనిశ్చిత పరిస్థితి నెలకొందని తెలిపారు. భారత వాతావరణ శాఖ అత్యున్నత హెచ్చరికతో అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రజలు ఈ పకృతి వైపరీత్యం వల్ల ఏర్పడే ఏ విధమైన విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనడానికి ధైర్యంగా సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే రోషన్ కుమార్ సూచించారు.

### భారీ వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి



**జంగారెడ్డిగూడెం, మేజర్ న్యూస్ :** భారీ వర్షాలకు జిల్లాలో వివిధ పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని పేరంపేట, పంగిడిగూడెం గ్రామాల్లో భారీ వర్షాలకు నేలకూలిన వరి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో వరి,పత్తి, పొగాకు, మినుము కూరగాయల పంటలకు నష్టం వాటిల్లిందని తెలిపారు పంట నష్టాలను నమోదు చేసి ఇన్ని పంటలకు పరిహారం చెల్లించాలి అన్నారు. తుఫాన్ హెచ్చరికలు ఉండటంతో రైతులు ఇబ్బందులకు 50శాతం సబ్సిడీపై టార్పాలిన్లు అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు రాంబాబు,రైతులు పంపన పాపయ్య,సాయి బాబా, తదితరులు పాల్గొన్నారు.

# 2 లక్షల మంది ఉపాధ్యాయులను తయారుచేసిన ఘనత చంద్రబాబుదే





**– కొత్తగా ఉద్యోగాలు సాధించిన టీచర్లకు మంత్రి నిమ్మల సన్మానం**

**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో ధర్మారావు ఫౌండేషన్ ద్వారా ఉచిత డీఎస్సీ శిక్షణ పొంది ఉద్యోగాలు సాధించిన 40 మందిని, అవినిగడ్డ ప్రగతి కోచింగ్ సెంటర్ నిర్వాహకులు పూర్ణచంద్రరావు,శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులనుమంత్రి నిమ్మల రామానాయుడు ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నా జీవితంలో మరువలేనిది, మా తండ్రి ధర్మారావు పేరుతో ఏర్పాటు చేసిన ఫౌండేషన్ ద్వారా డీఎస్సీ ఉచిత శిక్షణ పొందిన వారిలో 40 మంది ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందినందుకు ఎంతో ఆనందంగానూ, సంతోషంగానూ, తృప్తిగానూ ఉంది. పాలకొల్లు నియోజకవర్గంలో ఇంత ఎక్కువ మందికి ఒకే డీఎస్సీలో ఉద్యోగాలు పొందడం ఇదే ప్రథమం.

నేను తలపెట్టిన మహా యజ్ఞం విజయవంత మైంది అనడానికి ఇదేనిదర్శనమన్నారు.ఆదివారం పాలకొల్లులో లైన్స్ కమ్యూనిటీ హాల్‌లో ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన డిఎస్‌సి ఉచిత శిక్షణ పొందిన వారిలో ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించినందుకు అభినందన సభ నిర్వహించారు.ఈ సందర్భంగా నూతన ఉపాధ్యాయులను కుటుంబ సభ్యులతో సహ మంత్రి రామానాయుడు సత్కరించారు.ముందుగా ఉద్యోగాల సాధించిన పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ మంత్రి రామానాయుడు ఉచితంగా నిర్వహించిన డీఎస్సీ శిక్షణవల్లనే ఉద్యోగాలు పొందామని, మా కుటుంబాల్లో కొత్త వెలుగును నింపిన మా దేవుడు మంత్రి నిమ్మల రామానాయుడుకి జీవితాంతం రుణపడి ఉంటామంటూ తెలిపారు. కొందరైతే భావోద్వేగంతో మాట్లాడారు.అవనిగడ్డ ప్రగతి శిక్షణ సంస్థ అందించిన సహకారం మరువలేనిదన్నారు.రాష్ట్రవ్యాప్తగణాంకాలు, నిష్పత్తి తీసుకుంటే మన నియోజకవర్గంలోనే అత్యధికంగా 40మంది ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించటం ఎంతోఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అవనిగడ్డ ప్రగతి కోచింగ్ సెంటర్ నిర్వాహకులు పూర్ణచంద్రరావు, పాలకొల్లు ఎంఈఓ వీరాస్వామి, కోచింగ్ సెంటర్ ప్రిన్సిపల్ డిఎన్ఆర్, కకూటమి నాయకులు పెచ్చెట్టి బాబు,గండేటి వెంకటేశ్వరరావు, కర్నేన గౌరు నాయుడు,తులారామ లింగేశ్వరరావు, కొల్లికొండ ప్రసాద్, గొట్టు ముక్కల సూర్యనారాయణరాజు,మామిడి శెట్టి పెద్దిరాజు, పాముల రజనీ కుమార్,బోనం నాని,మహమ్మద్ జానీ, పొట్నూరి శ్రీనివాస్, కెవి కృష్ణ వర్మ, ఫౌండేషన్ కన్వీనర్ రావూరి వెంకట అప్పారావు,బొక్కా రమాకాంత్, పీతల శ్రీనివాస్,మేడిశెట్టి కేశవ తదితరులు పాల్గొన్నారు.

# భూపతిరాజు శ్రీనివాసరాజు, సాయిగీత దంపతులచే ఉచిత ధ్యాన శిక్షణ



**పెనుమంత్ర, మేజర్ న్యూస్ :** పెనుమంత్రలో భూపతిరాజు శ్రీనివాసరాజు, సాయిగీత దంపతులచే నిర్మించిన బ్రహ్మర్షి పితామహ పత్రీజీ ధ్యానమందిరం వద్ద ఉచిత ధ్యానశిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌కు చెందిన పి ఎంసి సత్యదర్శనం ప్రవచకులు చామర్తి సురేష్ పాల్గొని జ్ఞానబోధ చేసి ధ్యానశిక్షణ ఇచ్చారు. ఈసందర్భంగా సురేష్ మాట్లాడుతూ ధ్యానగురువుపత్రీజీ ప్రబోధించిన ధ్యానసాధన ద్వారా మన వాస్తవానికి మనమే సృష్టికర్తలమని తెలుసుకుంటామని, మనం ఎవరికైనా స్వేచ్ఛ ఇస్తే మనం స్వేచ్ఛను పొందుతామని, మనం సర్వ స్వతంత్రులమైన ఆత్మలమని తెలియజేసి అందరితో సామూహిక ధ్యానం చేయించారు. నిర్వాహకులు సురేష్ ని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కో–ఆర్డినేటర్ కె.వి. డి. ప్రసాద్ మాట్లాడుతూ నవంబరం 14,15,16 తేదీలలో వీరవాసరం పట్టణంలో నిర్వహించే 3 రోజుల ధ్యానయజ్ఞంలో అందరూ పాల్గొనాలని పిలుపు నిచ్చి దానికి సంబంధించిన కరపత్రికను ఆవిష్కరింపజేసారు. ఈ కార్యక్రమంలో మధు,భూపతిరాజు రాధ, యం. లక్ష్మి, మౌనిక,పద్మ, మధు,వద్రి విశ్వేశ్వరరావు, పడాల సూర్యనారాయణ రెడ్డి,పార్వతిసత్యవతి, రమ, సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.



# మద్దిలో సువర్చల హనుమద్ కళ్యాణం

**జంగారెడ్డి గూడెం,మేజర్ న్యూస్:** మండలంలోని గుర్వాయిగూడెంలో శ్రీ మద్ది ఆంజనేయ స్వామివారి దేవస్థానంలో ఆదివారం పలు పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ రోజు హనుమద్ హోమం, శ్రీ సువర్చల హనుమద్ కళ్యాణం ఆలయ అర్చకులు, వేద పండితులు, ఋత్విక్కుల ఆధ్వర్యంలో జరిగాయి. ఈ రోజు మధ్యాహ్నం 3 గంటల వరకు ఆలయంకు వివిధ సేవల రూపేణా రూ.1,86,577లు సమకూరిందని ఆలయ సహాయ కార్యదర్శి, కార్యనిర్వహణ అధికారిణి ఆర్‌వి చందన తెలిపారు.

# మొంథా తుఫాన్ ముందస్తు చర్యలపై సమీక్ష

**– ప్రత్యేక పర్యవేక్షణ అధికారి ప్రసన్న వెంకటేష్,**
**జిల్లా కలెక్టర్ నాగరాణి,జేసి రాహుల్**



**భీమవరం,మేజర్‌న్యూస్ :** కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు ప్రత్యేక అధికారి వి.ప్రసన్న వెంకటేష్,జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ కి రాహుల్ కుమార్ రెడ్డితో ఆదివారం సమావేశమై జిల్లాలోని తుఫాన్ ప్రభావిత ప్రాంతాలు, ముందస్తుగా తీసుకున్న చర్యలపై సమీక్షించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తీవ్రత తుఫానుగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అక్టోబర్ 28న "మోంథా" తీవ్ర తుఫాను రూపంలో ఆంధ్రప్రదేశ్ తీరాన్ని తాకే అవకాశం ఉంది.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన అప్రమత్తమైయి రాష్ట్రంలోని అన్ని తీర ప్రాంత జిల్లాలన్నింటికీ సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించారు. వీరు తక్షణమే తమ తమ జిల్లాలకు చేరుకొని సైక్లోన్ కంట్రోల్ రూమ్స్ ఏర్పాటుచేసి, కలెక్టర్లతో సమన్వయంగా చర్యలు తీసుకుంటారు. దీనిలో భాగంగా పశ్చిమగోదావరి జిల్లాకు వి.ప్రసన్న వెంకటేశ్ ప్రత్యేక అధికారులుగా నియమితులయ్యారు. వీరు తుఫాను సమయంలో ఉపశమన, రక్షణ, సహాయక చర్యలను సమన్వయంగా నిర్వహించాల్సి ఉంటుంది.

ప్రతి బాధిత కుటుంబానికి సాయం చేరేలా పర్యవేక్షించాలి.తుఫాను అనంతరం నష్టాల అంచనా, పరిహారం పంపిణీ, సాధారణ జీవనం పునరుద్ధరణ వరకు వీరు తమ బాధ్యతలు కొనసాగిస్తారు. వీరుఅన్ని శాఖల మధ్య రెవెన్యూ, పంచాయతీరాజ్, ఇంధనం, రోడ్లు, భవనాలు, నీటివనరులు, ఆరోగ్యం సమన్వయంతో పర్యవేక్షిస్తారు.

## 'దేశం' ఇంచార్జి పదవి నుండి పొత్తూరిని తొలగించాలి

**– మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు**
**బండారు వర్గీయుల వినతి పత్రం**



**నరసాపురం, మేజర్‌న్యూస్:** మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారానికి ఆదివారం నరసాపురం విచ్చేసిన రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి గొట్టి పాటి రవికుమార్‌కు మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు అభిమానులు వినతిపత్రం అందజేశారు. గోదావరి నది సమీపాన సూర్య దేవాలయం దగ్గర ర్యాలీగా వచ్చిన బండారు అభిమానులు ఈ వినతి పత్రాన్ని ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పొత్తూరి రామరాజును ఆ పదం నుండి తొలగించాలని, మాధవ నాయుడుకు బాధ్యతలు అప్పజెప్పాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా పట్టణంలో ద్విచక్రవాహనాలతో ర్యాలీ నిర్వహించారు.

## ఎమ్మెల్యే 'చిర్రి'తో ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు భేటీ



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజుని ఆదివారం బర్రింకలపాడులోని ఆయన నివాసంలో ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు బాలరాజు నివాసానికి తొలిసారి వచ్చిన ఉంగుటూరు శాసనసభ్యులు ధర్మరాజుకు బాలరాజు స్వాగతం పలికి నివాసంలోకి ఆహ్వానించారు. ఇరువురు శాసనసభ్యులు అభివృద్ధి, ప్రజా సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు వంటి పలు అంశాలపై చర్చించారు. ఇరువురు ఎమ్మెల్యేలు పరస్పర సహకారం అందించుకోవాలని చర్చించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేనజిల్లా ప్రధాన కార్యదర్శి కరాటంసాయి, జీలుగుమిల్లి సొసైటీ అధ్యక్షులు సరిపల్లి సత్యనారాయణ రాజు పాల్గొన్నారు.

## చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని దొరమామిడి గిరిజన సంక్షేమ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిడకల బెన్ హర్ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్పోర్ట్స్ మీట్స్ మేరా యువభారత్ ఏలూరు వారి సహాయ సహకారంతో కబాడీ వాలీబాల్ పరుగు పందెంలను శనివారం,ఆదివారం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిడకల బెన్‌హర్ మాట్లాడుతూ చదువు తోపాటు క్రీడలకు కొంత సమయం కేటాయించాలని క్రీడలకు రిజర్వేషన్ ఉంటుందని విద్యార్థులు క్రీడలపై ఆసక్తి చూపాలని అన్నారు.మమత సర్వీస్ ఆర్గనైజేషన్ సంస్థ కాకర్ల రాణి మాట్లాడుతూ మానసిక ప్రశాంతతకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని ఆమె తెలియజేశారు. ప్రతిరోజు కొంత సమయం క్రీడలకు కేటాయించాలన్నారు. ఆటల వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉండాలని క్రీడల్లో రాణించాలని అన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్, మెడల్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో జి. సోమరాజు, సూరిబాబు బివి రాజు, హనుమ నాగరాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.